



రమణీయం.. రాములోరి కల్యాణం

భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు



షాబాద్ : సీతారాంపూర్‌లో స్వామివారి ఊరేగింపు



చేవెళ్ల : ముడిమ్యాల్ రామాలయంలో తాళిబొట్టును చూపిస్తున్న పూజారి



మంచాల : ఆరుట్లలో కల్యాణోత్సవం

నీలాకాశమే రంగుల పందిరిగా.. మెరిసే నక్షత్రాలే ముత్యాలుగా.. ఏకపత్నీవ్రతుడు.. పితృవాక్య పాలనాదక్షుడు.. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ సీతారాముల కల్యాణాన్ని జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. జానకిరాముల పరిణయం నేపథ్యంలో ఆలయాలను పూలు, పచ్చని మామిడి తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. కల్యాణాన్ని వీక్షించడానికి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు. అర్చకులు వేద మంత్రాలు, బాజా భజంత్రీల నడుమ రాములోరి కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల్లో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మైసిగండి శ్రీరామాలయం, చేవెళ్ల మండలం ముడిమ్యాల్ రామాలయం, షాబాద్ మండలంలోని సీతారాంపూర్, నర్కూడలోని అమ్మపల్లి దేవాలయం, మంచాల మండలం రంగాపూర్ గుడిబండ, చౌదరిగూడ, కొందుర్గు తదితర మండలాల్లో జానకిరాముల కల్యాణం భక్తిశ్రద్ధలతో జరిపించారు. కందుకూరు మండలం తిమ్మాపురంలో నిర్వహించిన కల్యాణోత్సవంలో స్వామివారికి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి తన సతీమణి కావ్యారెడ్డితో కలిసిన పట్టు వస్త్రాలను అందజేశారు.



\- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఏప్రిల్ 6



శంషాబాద్ రూరల్ : నర్కూడలో అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు



కడ్తాల్ : మైసిగండిలో సీతారాముల మూలవిరాట్



కందుకూరు : తిమ్మాపురంలో స్వామివారికి పట్టు వస్త్రాలను తీసుకెళ్తున్న కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, ఆయన సతీమణి కావ్యారెడ్డి

రియల్ ఢమాల్!

భారీగా తగ్గిన భూముల క్రయవిక్రయాలు

- విపరీతంగా పెరిగిన ల్యాండ్ రేట్లు
- రెండేళ్లుగా డీలాపడిన రియల్ వ్యాపారం
- సేద్యం వైపు దృష్టిసారించిన రియల్టర్లు
- గతంలో కంటే అధికమైన సాగు విస్తీర్ణం



భూముల ధరలు పెరగడంతో రియల్ వ్యాపారం ఢమాల్ అయ్యింది. రియల్ ఎస్టేట్‌లో ఒకప్పుడు లక్షల రూపాయల లాభాలు ఆర్జించిన వ్యాపారులు క్రయవిక్రయాలు లేక డీలా పడిపోయారు. రెండేళ్లుగా భూములను కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడతో రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా భారీగా పడిపోయింది. ఇక లాభం లేదని చాలామంది రియల్ వ్యాపారులు పొలం బాట పట్టారు. వ్యవసాయం చేసుకుంటూ ప్రయోజనం పొందుతున్నారు.

షాద్‌నగర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : రియల్ వ్యాపారం ఒకప్పుడు మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా సాగింది. ఆ సమయంలో కొందరు రైతులు సేద్యాన్ని విడిచి పూర్తిస్థాయిలో రియల్ వ్యాపారంలోకి అడుగు పెట్టారు. రియల్ దందా సాగిస్తూ లక్షల రూపాయలను సంపాదించారు. ఆ లాభాలతో భూములు కొనుగోలు చేశారు. 2022 సంవత్సరం వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగానే జరిగింది. ఆ తర్వాతే సీన్ రివర్స్ అయ్యింది. ప్రస్తుతం రియల్ దందా పూర్తిగా ఢమాల్ అయ్యింది. వ్యాపారం 25శాతానికి పడిపోయింది. కొన్న భూములు అమ్ముడు పోకపోవడంతో రియల్ రంగంలో పెట్టుబడి పెట్టిన వ్యక్తులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి ప్రధాన కారణం లక్ష రూపాయలు ఉన్న స్థలాలు

మిగతా 8వ పేజీలో...

తగ్గిన రిజిస్ట్రేషన్లు..



షాద్‌నగర్ నియోజకవర్గంలో భూముల క్రయ విక్రయాలు జరగకపోవడంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా తగ్గిపోయింది. ఫరూఖ్‌నగర్ మండలంలో 2022 సంవత్సరం వరకు ఏడాదికి 7వేల ఎకరాల నుంచి 8500 వరకు భూముల రిజిస్ట్రేషన్లు జరిగితే... 2023లో 4,582 ఎకరాలు, 2024లో 4395ఎకరాల భూముల రిజిస్ట్రేషన్లు జరిగాయి. అలాగే షాద్‌నగర్ సబ్ డివిజన్ రిజిస్ట్రేషన్ పరిధిలో 2022 వరకు ఏడాదికి 25వేల వరకు ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరిగితే 2023లో 16802 ప్లాట్లు, 2024లో 17476 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ లెక్కలను బట్టి చూస్తే రియల్ వ్యాపారం ఎంత తగ్గిందో అర్థమవుతుంది.

రెండేళ్ల నుంచి తగ్గాయి



గతంతో పోలిస్తే భూ క్రయ, విక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు భారీగా తగ్గాయి. రెండేళ్ల క్రితం రిజిస్ట్రేషన్ల కోసం వందల సంఖ్యలో వచ్చేవారు. కాని ప్రస్తుతం రోజుకు 10 రిజిస్ట్రేషన్లు కూడా కావడం లేదు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో కూడా తమకే అర్థం కావడం లేదు. మొత్తానికి మాత్రం రియల్ వ్యాపారాలు మాత్రం తగ్గు ముఖం పట్టాయని తెలుస్తుంది.

\- పార్థసారధి, తహసీల్దార్

నీరా తయారీపై ఆరా

ముద్విన్ కేంద్రాన్ని సందర్శించిన కర్నూల్ ఎక్సైజ్ డీసీ శ్రీదేవి

కడ్తాల్, ఏప్రిల్6(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ముద్విన్ గ్రామ నీరా కేంద్రాన్ని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి అమలు చేస్తున్న నీరా కేంద్రం నిర్వహణ, తాటిచెట్ల నుంచి నీరా తీయడం, దాని నుంచి తయారు చేస్తున్న ఉత్పత్తులను ఆమె పరిశీలించారు. ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్‌తో కలిసి పలువురు గీత కార్మికులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. తాటి చెట్టు నుండి నీరా ఎలా తీస్తున్నారని, నీరా కేఫ్‌ను ఎంత టెంపరేచర్‌లో సరపరా చేస్తున్నారని ఆరా తీశారు. నీరాను శ్రీదేవి టేస్ట్ చూసి బాగుందని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సహకారం, నీరా విక్రయానికి పంపే విధానం తదితర విషయాల గురించి ఎక్సైజ్ అధికారులు, గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీరా తయారీకి ప్రభుత్వం పరిశీలిస్తుందని, అందులో భాగంగానే నీరా తయారీ, ఉత్పత్తులు, కేంద్రాల నిర్వహణ గురించి తెలుసుకోవడానికి తాను ముద్విన్, చరికొండ గ్రామాల పర్యటనకు వచ్చినట్లు శ్రీదేవి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ అరుణ్‌కుమార్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



నీరా ఉత్పత్తులను పరిశీలిస్తున్న శ్రీదేవి



వేసవిలో వ్యాధుల ముప్పు

- తీవ్ర ఎండలతో పొంచి ఉన్న ప్రమాదం
- వడదెబ్బ తగలకుండా చూసుకోవాలి
- టైఫాయిడ్, డయేరియాలతో అప్రమత్తంగా ఉండాలి

7

పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

» ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి

కడ్తాల్/ఆమనగల్లు, ఏప్రిల్6(ఆంధ్రజ్యోతి): ఆలయాల, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని ప్రముఖ దర్శనీయ క్షేత్రంగా,పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వపరంగా తోడ్పాటునందిస్తామని వారు పేర్కొన్నారు. కడ్తాల మండలం మైసిగండి శివరామాలయాలలో ఆదివారం ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ సిరోలిపంతూ, ఈవో స్నేహలత ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లు రవి, కసిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూల వనంలో వివిధ రకాల మొక్కలు నాటారు. మైసిగండి ఆలయ అభివృద్ధికి పర్యాటక శాఖ ద్వారా ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసిందని, వాటి ద్వారా భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా ఆమనగల్లు, కడ్తాల మండలాల్లో మల్లు రవి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.



మొక్కలు నాటుతున్న ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్‌పీ.జ్యోతి, పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, మధుసూదన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రవికాంత్ గౌడ్, కృష్ణనాయక్, ఆలయ నిర్వాహకుడు రామావత్ భాస్కర్ పాల్గొన్నారు. అలాగే సమావేశంలో మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ్మ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యనాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్ తదితరులు ఉన్నారు.







అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

హత్యేనని కూతుళ్ల ఫిర్యాదు

చౌదరిగూడ, ఏప్రిల్6(ఆంధ్రజ్యోతి):అనుమానాస్పద స్థితి ఓ వృద్ధురాలు మృతిచెందిన ఘటన మండల పరిధి రావిర్యాలలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ విజయ్ తెలిపిన వివరాల మేరకు.. రావిర్యాలకు చెందిన కళావతి(80) మృతిచెందింది. ఆమెకు కుమారుడు ఎల్లారెడ్డి, ముగ్గురు కూతుళ్లు సుమతి, మంజుల, చిన్ను ఉన్నారు. తమ తల్లి మృతిపై అనుమానం ఉందని కళావతి రెండో కూతురు మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కళావతికి కొడుకు ఎల్లారెడ్డి, పెద్ద కూతురు సుమతి, రెండో కూతురు మంజుల, మూడో కూతురు చిన్ను ఉన్నారు. రెండున్నరేళ్ల క్రితం కళావతి పేర ఉన్న అర ఎకరం భూమిని అమ్మగా వచ్చిన డబ్బులోంచి రూ.20లక్షలను ముగ్గురు కూతుళ్లకు ఇవ్వగా మరో ఐదు లక్షలను గ్రామానికి చెందిన ఆంజనేయులుకు అప్పు ఇచ్చారు. అప్పు డబ్బులు తీసుకురావాలని కొంత కాలంగా ఎల్లారెడ్డి, కోడలు స్వరూప, మన్మడు సుధాకర్‌రెడ్డిలు కళావతితో గొడవపడేవారని ఎస్సై తెలిపారు. ఇదే విషయమై శనివారం వృద్ధురాలు పోలీస్‌స్టేషన్‌కొచ్చి డబ్బుల కోసం వేధిస్తున్నారని ఫిర్యాదు చేసిందన్నారు. ఎల్లారెడ్డిని స్టేషన్‌కు రమ్మని కోరగా స్వరూప తన భర్త మద్యం తాగి ఉన్నాడని, రేపు వస్తాడని తెలిపారని ఎస్సై పేర్కొన్నారు. కళావతి పోలీసులకు ఫిర్యాదు రోజే చనిపోవడంతో మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఎస్సై తెలిపారు. కాగా తమ తల్లిది హత్యేనని కూమార్తెలు ఫిర్యాదు చేశారని ఎస్సై వివరించారు.


కళావతి(ఫైల్)



మెడలోంచి బంగారు గొలుసు అపహరణ


● మహిళకు తీవ్ర గాయాలు


చికిత్స పొందుతున్న నర్సమ్మ

కులకచర్ల, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): పరిగి నియోజకవర్గం కులకచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో దారుణం జరిగింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దుండగులు అపహరించుకుపోయారు. అడ్డుకున్న ఆమె గొంతుకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబీకులు ఆసుపత్రికి తరలించారు. గ్రామానికి చెందిన బాలయ్య ఆదివారం మధ్యాహ్నం హనుమాన్ మందిరం వద్ద జరుగుతున్న సీతారాముల కల్యాణోత్సవానికి వెళ్లాడు. అతడి భార్య నర్సమ్మ (60) ఇంట్లో ఒంటరిగా ఉంది. గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి నర్సమ్మపై దాడి చేశారు. ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడు లాక్కెళ్లారు. ఈ క్రమంలో ఆమె మెడకు తీవ్ర గాయమైంది. ఇంటికి వచ్చిన భర్త బాలయ్యను గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. నర్సమ్మను 108 వాహనంలో పరిగి ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఆమె ఇద్దరు కుమారులు ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్వేష్‌రెడ్డి తెలిపారు. గొంతుకు గాయాలు కావడంతో ఆమె మాట్లాడలేకపోతోందని పోలీసులు తెలిపారు.









వైభవంగా శిఖర ప్రతిష్ఠ వేడుకలు


హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, నాయకులు

కడ్తాల్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): గానుగమర్ల తండా అంజనేయస్వామి ఆలయంలో శిఖరప్రతిష్ఠ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ సేవ్యానాయక్, మాజీ సర్పంచ్ హంసమోత్యానాయక్‌ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. తండాతో పాటు వివిధ ప్రాంతాల భక్తులు వేడుకకు తరలొచ్చారు. కార్యక్రమానికి ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీజేపీ నాయకుడు తల్లోజు ఆచారి, లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, ఉప్పల వెంకటేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అర్చకులు అభయాంజనేయస్వామి శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాట నర్సింహ, శంకర్, అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, మోత్యానాయక్, బిక్యానాయక్, బిచ్యా, లక్ష్మీనర్సింహారెడ్డి, గుర్రం కేశవులు, చేగూరి వెంకటేశ్, మధుసూదన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నిర్వాహకులు శంకర్, శ్రీను, సక్రు, చంద్రు, గోపి, హరినాయక్, రాకేశ్, ముకేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మైసిగండిలో ఘనంగా రథోత్సవం



కడ్తాల్: మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద ఆదివారం రాత్రి రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ సి రోలి పంతూ, ఈవో స్నేహలత ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి భక్తులు తాళ్లతో రథాన్ని లాగారు. సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

జోరుగా కూలర్ల కొనుగోళ్లు

● ఉక్కపోతతో కొనక తప్పదంటున్న ప్రజలు


మేడ్చల్‌లో కూలర్లను కొంటున్న వినియోగదారులు

మేడ్చల్ ప్రతినిధి, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): భానుడి భగభగతో మండుతున్న ఎండలు.. పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు.. వెరసి ఉక్కపోతతో అల్లాడుతున్న జనం చల్ల గాలి కోసం కూలర్ల కోసం ఎగబడుతున్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని తీవ్రస్థాయిలో ఉక్కపోత ప్రారంభమైంది. దీనితో సామాన్య జనం కూలర్ల కోసం దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. గత రెండుమూడు రోజులుగా ఉక్కపోత పెరిగిపోయింది. పగటిపూట ఎలాగోలా గడుస్తున్నా రాత్రిపూట ఉక్కపోత అధికంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు, వృద్ధులు ఉక్కపోతను తట్టుకోలేకపోతున్నారు. ఫ్యాన్‌లతో వేడి గాలే వస్తుండడంతో జనం తప్పనిసరి పరిస్థితుల్లో కూలర్లను కొంటున్నారు. మేడ్చల్‌లోని పలు ఎలక్ట్రానిక్ దుకాణాల వద్ద కూలర్ల కోసం పెద్దఎత్తున ప్రజలు వస్తున్నారు. వ్యాపారులు దుకాణం వెలుపల వినియోగదారులను ఆకర్షించేందుకు వివిధ డిజైన్లు, కెపాసిటీలతో ఉన్న కూలర్లను ప్రదర్శనకు ఉంచారు. దీంతో రోడ్డుపై వెళ్లే వారు కూడా రేపోమాపో మనకు కూడా తప్పదు కదా అనుకుంటూ కూలర్లను కొనేందుకు దుకాణాల వద్దకు వెళ్తున్నారు. ఇళ్లలో ఏసీలు పెట్టుకునే స్థాయి లేనివారు తప్పరిసరి పరిస్థితుల్లో కూలర్లను ఆశ్రయించాల్సి వస్తోంది. తీవ్ర ఎండలతో ఆర్సీసీ భవంతుల్లో వేడి కూడా అధికంగా ఉండటంతో చల్లగాలి కోసం కూలర్లను కొంటున్నామని పలువురు తెలిపారు. మరికొందరు గతేడాది కొని అటకై పడేసిన కూలర్లను దించి శుభ్రం చేసే పనిలో పడ్డారు. కొన్ని రోజులుగా ఉపయోగంలో లేకపోవడంతో కూలర్లను శుభ్రం చేసి పాటు దానిలో మోటార్‌ను, గడ్డిని తాజాగా ఏర్పాటు చేసుకుంటున్నారు. దీనితో కూలర్లు రిపేర్లు చేసే వారికి కూడా మంచి గిరాకీ ఏర్పడింది. కూలర్లు అమ్మే దుకాణాలతో పాటు కూలర్లు రిపేరు చేసే చోట్ల కూడా సందడి నెలకొంది.

ప్రారంభమైన చిట్లపల్లి దర్గా ఉర్సు


ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజలు

కొడంగల్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): కొడంగల్ మండలంలోని చిట్లపల్లి దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే దర్గా ఉర్సులో భాగంగా శనివారం గంధోత్సవం, ఆదివారం దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉర్సు సందర్భంగా కొడంగల్‌లోని మక్కా మస్జీద్ నుంచి మైనారిటీ నాయకులు ఎస్‌ఎం.గౌసన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గంధోత్సవంతో దర్గాకు బయలుదేరి వెళ్లారు. ఉత్సవాలకు కొడంగల్ మండలంతో పాటు దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలొచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

రోడ్డు వెంట పసుపు వర్ణ శోభితం


కేశంపేట-షాద్‌నగర్ రోడ్డుకు ఇరువైపులా పసుపు పూల చెట్లు

కేశంపేట, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):కేశంపేట-షాద్‌నగర్ రహదారిలో వేముల్‌నర్వ సమీపంలో పెద్ద తంగెడు చెట్లకు పూసిన పసుపు పూలు బాటసారులకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. రోడ్డుకు రెండు వైపులా ఉన్న తంగెడు చెట్లు విపరీతంగా పూయడంతో పసుపు వర్ణాన్ని సంతరించుకున్నాయి. అటుగా వెళ్తున్న వాహనదారులను ఆకట్టుకుంటున్నాయి.



సుక్కయ్యను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): రజకుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎదులాబాద్ రజక సంఘం నూతన అధ్యక్షుడు సింగారం సుక్కయ్య తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఎదులాబాద్ రజక సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుక్కయ్య, ఉపాధ్యక్షుడు నాగేష్, ప్రధాన కార్యదర్శి సాయిలు, కార్యదర్శి బాల్‌రాజ్, కోశాధికారి శ్రీనివాస్, ఉపకోశాధికారి బంగారి, సలహాదారులుగా సత్యనారాయణ, శ్రీరాములు, మైసయ్య, లింగంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుక్కయ్య మాట్లాడుతూ.. రజకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. నూతన కమిటీని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మల్లేశ్, సత్యనారాయణ, పాండు, వెంకటేశ్, భానుచందర్, రాజు పాల్గొన్నారు.



విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

యువత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): యువత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని ఘట్‌కేసర్ గట్టుమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎం.చిత్తారి అన్నారు. ఆదివారం ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధ భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్‌కు నివాళి కార్యక్రమంలో భాగంగా ఘట్‌కేసర్‌లోని ఎదులాబాద్ రోడ్డులోని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. చిత్తారి మాట్లాడుతూ.. దేశంలో అంతరాలు లేని సమాజం కోసం ఉద్యమాలు చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. అందరూ విద్యావంతులైతేనే అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆనాడే అంబేడ్కర్ గుర్తించారన్నారు. యువత ఉన్నత విద్యలో రాణించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకుడు అరుణ్‌కుమార్, దాస్, శ్రీనివాస్, నర్సింగరావు, రాందాస్, గట్టయ్య, నారాయణ, నరేష్, రమేష్, సత్యం, లలిత్, గంగారాం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా గంధోత్సవం

ఆమనగల్లు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లులో శనివారం రాత్రి హజ్రత్ సయ్యద్ జలాలొద్దీన్ షావలి గంధోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్జా అలీబేగ్, సయ్యద్ ఖలీల్, ఎండీ మౌజమ్, చాంద్ పాషాల ఇంటి నుంచి బయల్దేరిన గంధం ఊరేగింపులో పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. నారే తక్బీర్-నారే రిసాలత్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం హజ్రత్ సయ్యద్ జలాలొద్దీన్ షావలి దర్గా వద్దకు గంధోత్సవాన్ని తీసుకువచ్చి సమర్పించారు. కార్యక్రమంలో మహ్మద్ మాసూమ్, జబ్బార్, జలాల్, బాబా, షర్ఫొద్దీన్, ఖాదర్‌ఖాద్రి, షేక్ అహ్మద్, రజాక్, మజీద్ ఖురేషి, జహంగీర్, హనీఫ్, సాజిద్, ఇమ్రాన్, అక్రం, అన్వర్‌బాబ, రవూఫ్, అహ్మద్, ముదసిర్ తదితరులు ఉన్నారు.



తలంబ్రాల వేడుక

కల్యాణం.. కమనీయం..

భద్రాద్రిలో వైభవంగా సీతారాముల పరిణయం

దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

భక్తి పారవశ్యంలో సినీనటి కొణిదెల నిహారిక



ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ





కల్యాణ వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, డిప్యూటీ సీఎం భట్టి దంపతులు



టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చైర్మన్ బీఆర్ నాయుడు



కల్యాణం అనంతరం తిరువీధి సేవకు బయలుదేరిన సీతారాములు



రామాలయంలో అర్చక బృందంతో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు



కల్యాణాన్ని నిర్వహిస్తున్న అరుణ్‌జ్యోతి, భాస్కర్‌వాగ్దేవి దంపతులు

వైభవంగా మైసిగండి కోదండరాముడి కల్యాణం

కడ్తాల్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి):మండల పరిధి మైసిగండిలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామాలయంలో ఆదివారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకను వీక్షించేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండ జిల్లాల నుంచి భక్తులు తరలొచ్చారు. నాగర్‌కర్నూల్ ఎంపీ ఎం.రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కె.నారాయణరెడ్డి, జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎండోమెంట్ అధికారులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తెచ్చారు. ఫౌండర్ ట్రస్టీ రామావత్ సిరోలిపంతూ, ఈవో స్నేహలత, ఉత్సవ నిర్వాహకుడు భాస్కర్‌వాగ్దేవి, తహసీల్దార్ ఆర్పీ.జ్యోతిఅరుణ్‌లతో కలిసి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను మైసమ్మ ఆలయం నుంచి ఊరేగింపుగా రామాలయానికి తెచ్చారు. పండితుల మంత్రోచ్చరణ మధ్య కల్యాణోత్సవాన్ని జరిపించారు. వేడుక అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ చైర్‌పర్సన్ గీత నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గంప వెంకటేశ్, గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, బావండ్లపల్లి ఆనంద్, దశరథ్‌నాయక్, యు.వెంకటేశ్, రవికాంత్ గౌడ్, కృష్ణనాయక్, మధుసూదన్‌రెడ్డి, తులసీరామ్, పాండు, జవహర్‌లాల్, జి.కేశవులు, హీరాసింగ్, జగన్, కెసాయి, రాఘవేందర్, సీత పాల్గొన్నారు.



మహిత మినిస్ట్రీస్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న ఫ్రెండ్స్ టీం యువకులు

సమాజ సేవే లక్ష్యం

వికారాబాద్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవే తమ లక్ష్యమని, తమ వంతు సాయం అందిస్తూ ముందుకు వెళుతున్నామని ఫ్రెండ్స్ టీం యువత అన్నారు. వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని మహిత మినిస్ట్రీస్ అనాథ ఆశ్రమంలో ఆదివారం వృద్ధులు, చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంజి, మాక్సూద్, మహేబూబ్, కాళీదాస్, రవి, అమోస్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి దారుణ హత్య

- ఖమ్మంనాచారంలో ఘటన

దోమ, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. ఈ ఘటన మండలంలోని మైలారం గేటు సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దోమ మండలం ఖమ్మంనాచారానికి చెందిన బోయిని మొగులయ్య(58)కు మైలారంగేటు సమీపంలో ఉన్న పొలంలో వ్యవసాయం చేసుకుంటూ భార్య పద్మమ్మతో అక్కడే ఉంటున్నాడు. ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. శనివారం కులకచర్ల మండలం బండవెల్కిచర్లలో బంధువు అంత్యక్రియలకు వెళ్లాడు. తిరిగి పొలానికి వచ్చిన ఆయన బోరు వద్ద స్నానం చేసి అక్కడే మంచంపై పడుకున్నాడు. చిన్న కుమారుడు, భార్య ఇంటి వద్ద నిద్రించారు. పెద్ద కుమారుడు శ్రీశైలం తిరుమల తీర్థయాత్రకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దుండగులు ఒంటరిగా ఉన్న మొగులయ్యపై గొడ్డళ్లతో దాడి చేసి హత్య చేశారు. ఉదయాన్నే పొలానికి వెళ్లిన కుటుంబీకులు మొగులయ్య మృతదేహాన్ని చూసి విలపించారు. విషయం తెలుసుకున్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎస్సై నాగేందర్ పోలీసు సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. భార్య పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



బోయిని మొగులయ్య(ఫైల్)

అల్లుడిపైనే అనుమానం...

తన భర్తను అల్లుడే హత్య చేసి ఉంటాడని మొగులయ్య భార్య పద్మమ్మ అనుమానం వ్యక్తం చేసింది. మొగులయ్య పెద్ద కూతురు నర్సమ్మను మోత్కూర్‌కు చెందిన ఎడ్ల మల్లేశ్‌కు ఇచ్చి వివాహం చేశారు. ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మొగులయ్య అల్లుడిని మందలించాడు. దీంతో మామపై కక్షపెంచుకొని చంపి ఉంటాడని పద్మమ్మ ఫిర్యాదు చేసింది. కాగా పోలీసులు అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు ఒప్పుకున్నట్లు సమాచారం. హత్యలో ఎందరి ప్రమేయం ఉందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

వేసవిలో వ్యాధుల ముప్పు

ఎండలతో పొంచి ఉన్న ప్రమాదం

వడదెబ్బ తగలకుండా చూసుకోవాలి ● టైఫాయిడ్, డయేరియాలతో అప్రమత్తంగా ఉండాలి



చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

చేవెళ్ల, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): వేసవి ఎండలు జోరుగా కొడుతున్నాయి. ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎండకాలంలో కొన్ని రకాల వ్యాధులు కూడా అదేస్థాయిలో వ్యాప్తి చెందుతాయి. ఏరియా ఆసుపత్రులు, పీహెచ్‌సీలకు రోగుల తాకిడి పెరుగతోంది. ప్రజలు ముందజాగ్రతలు పాటించాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఎండకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య నిపుణులు చేస్తున్న సూచనలు ఇవీ...

గవదబిళ్లలు

వైరస్ కారణంగా గవద బిళ్లలు వస్తాయి. లాలాజల గ్రంథులకు వాపు, జ్వరం, తలనొప్పి, ఒంటినొప్పులు, అలసట, ఆకలి మందగించడం వంటివి ఈ వ్యాధి లక్షణాలు. ఈ వ్యాధి నివారణకు ముందుగానే ఎంఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. పూర్తిగా తగ్గే వరకు ఎండలో తిరగొద్దు.

అతిసార(డయేరియా)

అతిసార సోకిన వారికి నీళ్ల విరేచనాలవుతాయి. పిల్లలు, వృద్ధులకు ఈ వ్యాధి సోకితే చాలా ఇబ్బంది. సకాలంలో వైద్యం తీసుకోకుంటే ప్రాణాలకే ముప్పు. కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం, శరీరంలో నీరు కోల్పోవడం వంటివి ఈ వ్యాధి లక్షనాలు. నిల్వ ఉన్న ఆహారం, నీరు తీసుకోవద్దు. ఎలక్ట్రోల్ పౌడర్ తాగితే కొంత మేర కంట్రోల్ చేసుకోవచ్చు. వ్యాధి తగ్గిన తరువాతే ఆహారం, నీరు తీసుకోవాలి.

టైఫాయిడ్

అపరిశుభ్రత నీరు, కలుషితాహారంతో టైఫాయిడ్ వస్తుంది. అతి జ్వరం, అలసట, నిస్సత్తున, కడుపునొప్పి, తలనొప్పి, ఆకలి లేకపోవడం ఈ వ్యాధి లక్షణాలు. చర్మ సమస్యలూ తలెత్తుతాయి. శుభ్రమైన నీటిని, వేడి ఆహారాన్ని తీసుకోవాలి. బయటి చిరుతిళ్లను మానేయాలి. వ్యాధి వచ్చిన వెంటనే మెరుగైన వైద్యం చేయించుకోవాలి.

చికెన్ ఫాక్స్

కోడిపై ఉండే మచ్చల మాదిరిగానే మన శరీరంపై నల్లని మచ్చలు వస్తాయి. ఈ వ్యాధి కలిగించే వైరస్ వేసవిలో ఎక్కువ వ్యాప్తి చెందుతుంది. ఇది అంటువ్యాధి. తీవ్ర జ్వరం వస్తుంది. ఆలసట, ఒంటిపై బుగ్గలు రావడం, తలనొప్పి, దురద, ఆకలి తగ్గడం లక్షణాలు. ట్రీట్మెంట్ తీసుకున్నా వ్యాధి తగ్గేందుకు 10నుంచి 15రోజులు పడుతుంది. వ్యాధి సోకిన వారు పూర్తి విశ్రాంతి తీసుకోవాలి.

వడదెబ్బ

పెరిగిన ఎండలతో శరీరం ఉష్ణోగ్రతను నియంత్రించుకోలేని స్థితికి చేరుతుంది. శరీరంలోని ఎలక్ట్రోలైట్స్, మినరల్స్, నీటిశాతం తగ్గి మనిషి బలహీనపడుతాడు. దీన్నే ఎండదెబ్బ(వడదెబ్బ) అంటారు. చెమట పట్టడం, చర్మం ఎర్రగా మారడం, వాంతులవడం, మూర్ఛ, తలనొప్పి, కోమాలోకి వెళ్లడం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ సోకిన వారికి వైద్యుల సూచించే మందులు వాడాలి. రోజుకు 15 మంచి 20 గ్లాసుల నీరు తాగాలి. ఎండదెబ్బ తగిలినట్టు అన్పించగానే మొదట ఓఆర్ఎస్ ద్రవం తాగాలి. దీని వల్ల రోగికి తక్షణ శక్తి వస్తుంది. పండ్లు, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకు రసాలు వంటివి ఎక్కువ తీసుకోవాలి. తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలి.

మీజిల్స్

ఇది ఎక్కువగా ఎండాకాలంలో పిల్లలకు వస్తుంది. పారామిక్స్ వైరస్ కారణంగా వ్యాధి సంక్రమిస్తుంది. దీనివల్ల గొంతు వెనుకభాగంలో ఒక పొరలా ఏర్పడుతుంది. తీవ్ర జ్వారం, దగ్గు, జలుబు, గొంతు, నొప్పి, కళ్లు ఎర్రబడడం, నుదురుపై ఎర్రని మచ్చలు వస్తాయి. వైద్యులు సూచించిన మందులు వాడాలి. వ్యాధి సోకిన వారి నుంచి పిల్లలు దూరంగా ఉంచాలి. ముందస్తుగా వ్యాక్సిన్ వేయించాలి. ఇంకొకరికి సోకకుండా జాగ్రత్తలు పాటించాలి.

ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి



వేసవిలో వచ్చే వివిధ రకాల వ్యాధులపై ముందస్తు అప్రమత్తత అవసరం. వ్యాధులొచ్చిన వారు ఉపశమనానికి మంచి నీరు, కొబ్బరి నీరు, మజ్జిగా ఎక్కువగా తాగాలి. ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలి. సీహెచ్‌సీ, పీహెచ్‌సీల్లో అన్ని రకాల మందులు ఉన్నాయి.

- డాక్టర్ రాజేంద్రప్రసాద్, సూపరింటెండెంట్, ఏరియా ఆస్పత్రి, చేవెళ్ల

డెంగీ

ఇదో విష జ్వరం. దోమకాటు వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి స్తుంది. ఈ వ్యాధి రెండు దశల్లో వస్తుంది. అధిక జ్వరం, తల, కండరాలు, కీళ్ల నొప్పులు తీవ్రంగా ఉంటాయి. దోమలు కుట్టకుండా చూసుకోవాలి. దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

మలేరియా

మలేరియా ఆడ ఎనాఫిలిస్ దోమకాటు ద్వారా వస్తుంది. మూడు దశల్లో వ్యాధి ప్రభావం చూపుతుంది. మొదటి దశలో అధిక చలి, తలనొప్పి, వాంతులు, జ్వరం ఉంటాయి. రెండో దశలో చర్మం, వేడిగా అధిక రక్తపోటు ఉంటుంది. మూడో దశలో చెమట పట్టడం, నీరసం లక్షణాలు కన్పిస్తాయి. వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకోవాలి. దోమలు కుట్టకుండా జాగ్రత్త తీసుకొవాలి. వ్యాధిగ్రస్తులు మితహారం తీసుకోవాలి.

భార్యపై భర్త దాడి

రాయదుర్గం, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): గర్భిణిగా ఉన్న భార్యను ఆస్పత్రికి తీసుకొచ్చిన భర్త ఆమెను బండరాయితో మోది హత్య చేసేందుకు యత్నించగా మహిళ తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. ఎస్సై రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్‌కు చెందిన ఎండీ బస్రత్(32) నగరానికొచ్చి ఇంటీరియర్ పనులు చేసుకుంటూ కుటుంబంతో హఫీజ్‌పేట పరిధి ఆదిత్యనగర్‌లో ఉంటున్నాడు. 2023 జనవరిలో అజ్మీర్ దర్గాకు వెళ్లే క్రమంలో ప్రయాణంలో బస్రత్‌కు కోల్‌కతాకు చెందిన షబానా పర్వీన్(22) పరిచయమైంది. 2024 అక్టోబర్‌లో ప్రేమపెళ్లి చేసుకున్నారు. వీరు ఆదిత్యనగర్‌లో కాపురం పెట్టారు. మొదట్లో అత్తామామలతో కలిసి ఉన్నారు. కుటుంబ కలహాలతో బస్రత్, షబానా పర్వీన్‌లు వేరు కాపురం పెట్టారు. ప్రస్తుతం షబానా రెండు నెలల గర్భిణి. మార్చి 29న పర్వీన్‌కు వాంతులుకావడంతో కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో సియాలైఫ్ ఆస్పత్రిలో చేర్పించారు. రెండు రోజులు చికిత్స తర్వాత పర్వీన్‌ను ఏప్రిల్ 1న రాత్రి డిశ్చార్జ్ చేశారు. ఆస్పత్రి బయటే భార్యభర్తలకు గొడవ జరిగింది. మాటామాటా పెరిగి బస్రత్.. పర్వీన్‌పై దాడికి తెగబడ్డాడు. పెనుగులాటలో కిందపడిన భార్యను బండరాయితో కొట్టాడు. దాదాపు 10 నుంచి 12సార్లు రాయితో మోదడంతో తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకుంది. ఆమె చనిపోయిందని బస్రత్ అక్కడి నుంచి పారిపోయాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా చేరుకున్న పోలీసులు కొన ఊపిరితో ఉన్న పర్వీన్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు మియాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి.. అనంతరం నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం పర్వీన్ కోమాలో ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బస్రత్‌ను ఈ నెల 3న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆలయానికి ఏసీ విరాళం



పాంబండ దేవాలయానికి ఏసీ మిషన్‌ను అందించిన రమేశ్

కులకచర్ల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): బండవెల్కిచర్ల పాంబండ ఆలయానికి అదే గ్రామానికి చెందిన రమేశ్ కుటుంబ సభ్యులు ఏసీని విరాళంగా అందజేశారు. ఆదివారం ఆలయానికి వెళ్లి చైర్మన్ కొట్లమైపాల్‌రెడ్డి, ఈవో బాలనర్సయ్య ఆధ్వర్యంలో ఏసీ మిషన్‌ను అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు పాండు శర్మ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల పరిణయం

శ్రీరామ నవమిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆదివారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జామునుంచే ఆలయాలు రామనామస్మరణతో మార్మోగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు. అర్చకులు వేదమంత్రాలు, భాజా భజంత్రీల నడుమ సీతారాముల కల్యాణం జరిపించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.


మొయినాబాద్ : కేతిరెడ్డిపల్లిలో ఉత్సవ విగ్రహాలను తీసుకొస్తున్న ప్రజాప్రతినిధులు


నందిగామ : మామిడిపల్లిలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


శంషాబాద్ రూరల్ : నర్కూడ సీతారామచంద్రస్వామి(అమ్మపల్లి) ఆలయంలో సీతారాములకు పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్


కందుకూరు : ముచ్చర్లలో నిర్వహించిన కల్యాణంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి


శంకర్‌పల్లి : బుల్కాపూర్‌లో సీతారాములకు తలంబ్రాలు పోస్తున్న దంపతులు


ఆమనగల్లులో నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు


షాద్‌నగర్ అర్బన్ : లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తజనం


మంచాల : రంగాపూర్ గుడిబండ సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి


ఆదిభట్ల : ఎలిమినేడులో కల్యాణం జరిపిస్తున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి-ముకుందమ్మ దంపతులు


షాద్‌నగర్‌లోని లక్ష్మీ వేంకటేశ్వరాలయంలో సీతారాములకు తలంబ్రాలు పోస్తున్న పూజారులు



షాబాద్ : సీతారాంపూర్‌లో స్వామివారిని దర్శించుకుంటున్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, పూజల్లో ఎమ్మెల్యే యాదయ్య, మధుసూదన్‌రెడ్డి భక్తులు


షాద్‌నగర్‌లో శ్రీరాముడి శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


ఇబ్రహీంపట్నం : ఉప్పరిగూడలో నిర్వహించిన కల్యాణంలో రంగారెడ్డి జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రాంరెడ్డి-గీత దంపతులు


శంషాబాద్ : మధురానగర్ బస్తీలో నిర్వహించిన కల్యాణంలో ఉత్సవమూర్తులు, తలంబ్రాలతో భక్తులు


మహేశ్వరంలో సీతారాములవారి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


షాద్‌నగర్ లక్ష్మీ వేంకటేశ్వరాలయంలో నిర్వహించిన కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, బక్కని నర్సింహులు


తలకొండపల్లి : రామకృష్ణాపురంలో నిర్వహించిన కల్యాణంలో భక్తులు


మొయినాబాద్ రూరల్ : హిమాయత్ నగర్‌లో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


యాచారం : మొండిగౌరెల్లిలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


కొత్తూర్ : హనుమాన్ ఆలయంలో నిర్వహించిన కల్యాణంలో వివిధ పార్టీల నాయకులు, భక్తులు


కేశంపేట : ఎక్లాస్‌ఖాన్‌పేటలో కల్యాణం జరిపిస్తున్న మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్-కవిత దంపతులు


చౌదరిగూడ : ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్నదానం


చేవెళ్ల : పామెన గ్రామంలో ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి దంపతులు


షాద్‌నగర్ రూరల్ : చించోడులో సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు


కొందుర్గులో నిర్వహించిన కల్యాణంలో భక్తులు

రియల్ 'ధమాల్'!

(5వ పేజీ తరువాయి)

నియోజకవర్గ పరిధిలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా రూ.కోట్లలో ధర పలుకుతుండటమే. స్థిరాస్తి వ్యాపారం కుదేల్ కావడంతో రియల్టర్లకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. రియల్ బిజినెస్‌లో లక్షల రూపాయల లాభాలు గడించిన వ్యాపారులు చేసేదేమీ లేక తిరిగి వ్యవసాయం బాట పట్టారు. వారికున్న భూమిలో పంటలు పండిస్తూ ప్రయోజనం పొందుతున్నారు. దీంతో షాద్‌నగర్ నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం ఒకింత పెరిగిందని వ్యవసాయ అధికారులు అంటున్నారు.

మొన్నటి వరకు..

షాద్‌నగర్ నియోజకవర్గం రాష్ట్ర రాజధానికి అతి సమీపం, అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 35 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో 2004 నుంచి ఇక్కడ స్థిరాస్థి వ్యాపారం జోరుగా సాగింది. ఈ క్రమంలో చాలామంది రైతులు తమ భూముల్లో కొంత మేరకు అమ్ముకుని రియల్ దందాలోకి దిగారు. అదేవిధంగా వ్యాపారులు తమవద్ద ఉన్న డబ్బులతో భూములు కొనిపెట్టుకున్నారు. 2009లో ఉన్నట్టుండి రియల్‌ఎస్టేట్ వ్యాపారం పడిపోవడంతో రైతులు, వ్యాపారస్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. తిరిగి 2014 తర్వాత దందా ఊపందుకోవడంతో కాస్త కుదురుకున్నారు. తాజాగా రియల్ ఎస్టేట్ వ్యాపారంటూ ప్రత్యేకంగా లేరు. వ్యవసాయదారులే ఈ దందాలో కీలకంగా మారారు. అయితే రెండేళ్లుగా రియల్ వ్యాపారం మళ్లీ డీలా పడిపోయింది. దీంతో ఈ రంగాన్నే నమ్ముకున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కొన్న భూములు, ప్లాట్లు ఎక్కడిక్కడే స్థంబించిపోయాయి. ధరలు కూడా మూడింతలు పెరగడంతో ప్రస్తుతం స్థలాలను కొనేవారే కరువయ్యారు.

వ్యవసాయంపై దృష్టి..

వ్యవసాయం నుంచి రియల్ రంగంలోకి అడుగు పెట్టిన రైతులు తమకున్న అనుభవంతో తిరిగి వ్యవసాయం చేసుకుంటున్నారు. చేతిలో ఉన్న డబ్బులతో లాభసాటి వ్యవసాయం, కూరగాయాలు, పండ్ల తోటల నిర్వహణపై దృష్టి సారించారు. అలాగే సేద్యం చేస్తే కనీసం రైతుబంధు వస్తుందన్న ఆలోచనతో కూడా పంటల సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. గత 2022- 2023లో ఒక్క ఫరూఖ్‌నగర్ మండలంలోనే 13,7,97 ఎకరాల్లో వ్యవసాయం సాగు కాగా, 2023-2024లో 21,148 ఎకరాల్లో రైతులు పంటలు పండించారు. ఈ లెక్కలను చూస్తే కొన్ని వందల మంది రియల్ వ్యాపారులు వ్యవసాయంపై దృష్టి మళ్లించినట్లు స్పష్టమవుతుంది. వ్యవసాయ సాగు పెరగడం వల్లనే భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

యువత క్రీడల్లో రాణించాలి

కందుకూరు, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): యువత క్రీడల్లో రాణించాలని లేమూరు మాజీ సర్పంచ్ జె.పరంజ్యోతి అన్నారు. వారం రోజులుగా గ్రామంలో నిర్వహించిన లేమూరు ప్రీమియర్ లీగ్ సీజన్-10 టోర్నమెంట్ ఆదివారం సాయంత్రం ముగిసింది. నిర్వాహకులను అభినందించారు. మొదటి బహుమతి విన్నర్ టీమ్‌కు గ్రామానికి చెందిన శెట్టి రాఘవేందర్ రూ.60వేల నగదు షీల్డు, రన్నరప్ టీమ్‌కు జె.పరంజ్యోతి రూ.40వేల నగదు షీల్డును అందజేశారు. ఆర్గనైజర్స్ సుకుమార్, కృష్ణ, శ్రీశైలం, మల్లేష్, భాస్కర్, పవన్, సుధాకర్, నిహాల్, తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులతో పరంజ్యోతి, రాఘవేందర్

క్రైం కార్నర్

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

చేవెళ్ల, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి) : క్షణికావేశంలో వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై శిరీష, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో నివాసముంటున్న గోవిందగారి పురుషోత్తంరెడ్డికి రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లోని కాళీమందిర్‌కు చెందిన తరుణి అలియాస్ యమున(30) పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. అనంతరం భార్యాభర్తలు అన్యోన్యంగా కలిసి మెలిసి జీవనం సాగిస్తున్నారు. అయితే, ఈనెల 5న రాత్రి 11గంటల సమయంలో ఇంట్లో బెడ్ రూంలోకి వెళ్లి గడియపెట్టుకుంది. కుటుంబ సభ్యులు ఎంత పిలిచినా తలుపులు తీయకపోవడంతో పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా.. చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకిని ఉంది. పోలీస్‌లకు సమాచారం అందించడంతో వచ్చి మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆదివారం ఉదయం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతురాలి తల్లి పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై శిరీష తెలిపారు.

రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

- భారతీయ జనతా పార్టీ నాయకులు
- ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు
- బీజేపీ జెండాల ఆవిష్కరణ


షాద్‌నగర్ అర్బన్ : దీన్ దయాల్ ఉపాధ్యాయ్, శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీలకు నివాళులర్పిస్తున్న నాయకులు

కొత్తూర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ బీజేపీ ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అవతరించిందని గుర్తుచేశారు. పార్లమెంట్ కోకన్వీనర్ అమడపురం నర్సింహగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌదరిగూడ : కొందుర్గు మండల పరిధిలోని గంగన్నగూడలో పార్టీ మండలాధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్లలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపాలచారి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. సత్యనారాయణరెడ్డి, రాజు, కోనేరి శ్రీనివాస్, మచ్చ సుధాకర్‌రావు, తదితరులున్నారు.

కేశంపేట : మండలాధ్యక్షురాలు రొల్లు రాధిక నేతృత్వంలో అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించారు. పుట్టోనిగూడెం, సంగెం, ఎక్లాస్‌ఖాన్‌పేట, అల్వాల, బొదునంపల్లి, కేశంపేట, నిర్ధవెల్లిలో జెండాలు ఎగురవేశారు. రొల్లు రఘురామలుగౌడ్, మహేష్, శివాజీ, రావుల శ్రీనివాస్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : బీజేపీ రాష్ట్ర నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, బి.మాధవరెడ్డిలు.. మండలాధ్యక్షుడు అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై జెండాను ఎగురవేశారు. దెబ్బడగూడ , గుమ్మడవెల్లి తదితర గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకున్నారు. ఎన్.నర్సింహరెడ్డి, ఎగ్గిడి సత్తయ్య, భూమిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులున్నారు.

షాద్‌నగర్ అర్బన్ : షాద్‌నగర్ పట్టణంలోని పలు వార్డులో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ్‌ల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు కె.మనోహర్‌రెడ్డి, ప్యాట అశోక్, శేరి విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నాయకులు మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మన్ దుర్గయ్య, బీజేపీ జిల్లా, మండల నాయకులు గోరటి నర్సింహ, లక్ష్మణ్, రవిరాథోడ్, పద్మ ప్రశాంత్, వరికుప్పల శ్రీనివాస్, తదితరులున్నారు.

కడ్తాల : బీజేపీ మండలాధ్యక్షుడు మహేశ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా, మండల నాయకులు వీరయ్య, సాయిలాల్ నాయక్, భగీరథ్, మన్యానాయక్, వెంకటేష్, సాయిప్రభు, తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి : బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్ ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. శానమోని పాండు, పెరుమాళ్ల రాజు, పాండు, పద్మ అనిల్, హరికాంత్, తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమౌతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మాణయ్య అన్నారు. షాబాద్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కోశాధికారి శ్రీశైలం, కిసాన్‌మోర్చా మండలాధ్యక్షుడు రవీందర్‌గౌడ్, దళితమోర్చా మండలాధ్యక్షుడు మహేందర్, నాయకులు విజయ్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్ల : జెండావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మండల నాయకులు

చేవెళ్ల : మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి బాటలో నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే రత్నం అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో పార్టీ జెండాను కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్‌గుప్తా, మండలాధ్యక్షుడు అనంత్‌రెడ్డి, నాయకులు అత్తెల్లి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, శర్వలింగం, ఆంజనేయులుగౌడ్, కరుణాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం : పోచారంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోరెడ్డి నర్సింహారెడ్డి జెండాను ఆవిష్కరించారు. మండలాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ చారి, బాలశివుడు తదితరులు పాల్గొన్నారు.

యాచారం : దేశంలో సుస్థిరపాలన అందించడం బీజేపీతోనే సాధ్యమని రాష్ట్ర నాయకులు కొప్పు బాషా అన్నారు. యాచారం, తక్కళ్లపల్లి, మాల్, నల్లవెల్లి, నందివనపర్తి, చౌదర్‌పల్లి, మేడిపల్లి తదితర గ్రామాల్లో పార్టీ జెండాను నాయకులు ఎగురవేశారు. యాచారంలో బాషా పాల్గొని మాట్లాడారు. మండలాధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, కృష్ణ, బీజేవైఎం లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పగడాల శ్రీశైలం, నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్‌రెడ్డి, గోగికార్‌రమేష్, యాదయ్య, గొరిగె బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలి


మధుతో యాచారం మండల నాయకులు

యాచారం, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): నిరంతరం పేద ప్రజల కోసం పని చేస్తేనే జనంలో ఆదరణ ఉంటుందని, పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీపీఎం నాయకుడు మధు అన్నారు. ఈమేరకు మధురైలో జాతీయ మహాసభలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఆయన వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఎం యాచారం మండల నాయకులు కూడా ఆహ్వానితులుగా వెళ్లారు. ఆదివారం మధు యాచారం మండల నాయకులతో సమావేశమై జిల్లా సమస్యలపై, ఫార్మాసిటీ అంశంపై చర్చించారని నాయకులు పేర్కొన్నారు. ఫార్మాసిటీ కారణంగా పేద రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వ విధానాలపై రాజీలేని పోరాటాలు చేయాలని, ప్రజాసమస్యలపై ప్రభుత్వంపై రాజీలేని ఉద్యమాలు చేయాలని మధు సూచించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఉద్యమాల్లో పార్టీ అనుబంధ కార్యకర్తల సేవలను వినియోగించుకోవాలని చెప్పినట్లు తెలిపారు. మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, కె.జగన్, పెద్దయ్య ఉన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

మొయినాబాద్ రూరల్, ఏప్రిల్6(ఆంధ్రజ్యోతి): తీవ్రమైన వేసవి కాలం ఎండలతో ప్రజలు అవస్థలు పడుతున్న క్రమంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చడం అభినందనీయమని మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్ రెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తా వద్ద విజయ్‌రాజ్ ఠాగూర్ గార్డెన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చలివేంద్రాన్ని సీఐ పవన్‌కుమార్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఎస్సై నర్సింహులు, విజయ్‌రాజ్ ఠాగూర్ గార్డెన్ యజమాని సతీష్‌సింగ్, మేనేజర్ రాకేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, కుమార్ పాల్గొన్నారు.